

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

ISO 9001:2015 Certified Service Organization    రిజిస్టర్డ్ నెం.113/2024

# వార్తా వాహిని

2025    జూన్ నెల కాపీ

## నెలవారీ పత్రిక







## THAILAND TOUR

- విశాఖపట్టణం, కర్నూలు జిల్లాలలో 10 నూతన క్లబ్‌ల ఆవిష్కరణ
- విందు వినోదం మొదలు పెట్టిన క్లబ్‌లు
- మొదలైన పల్లెకు పోదాం ఛలో... ఛలో...
- అన్ని జిల్లాలలో యోగా డే వేడుకలు
- వేస్ట్ To బెస్ట్




- ఆషాడమాసంలో మన వాసవి అమ్మకు మనసారా అంగరంగ వైభవంగా పసుపు, కుంకుమ

VASAVI JAGRUTI INTERNATIONAL




వాసవి జాగృతి ఇంటర్నేషనల్

17-175, ఇంద్రప్రస్థ, ఏలూరు.

9281044599
9281144599



VASAVI JAGRUTI INTERNATIONAL

Regd no.113/2024

# శ్రీ వాసవీ ప్రార్థనా గీతం

ఓ జగజ్జననీ, శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ... ॥ ఓ జగజ్జననీ ॥
సమైక్యతే బంధంగా, సేవే పరమావధిగా, సుఖ, శాంతులు ఇలలో
కలకాలం విలసిల్లగా... మానవతా, సహకారం, దాతృత్వం,
చేయూతలు నరనరాన ప్రవహించి... జగతి ప్రగతి వికసించగా
నీవే ఆలంబనగా, నీ నామమే స్ఫూర్తిగా, శంఖమూది
ప్రపంచ జాగృతి స్వరమే పలికించగా...
ఓ జగజ్జననీ శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ...*

రచన : "కవిరత్న" డా॥చింతల శ్రీనివాస్ **

VASAVI JAGRUTI INTERNATIONAL

Regd no.113/2024

## ప్రతిజ్ఞ

విశ్వమాత శ్రీ వాసవి అమ్మవారి బిడ్డలమైన మేము నిస్వార్ధ చింతనతో, నిష్పక్షపాతంగా సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తూ కులాలతో, మతాలతో, ప్రాంతాలతో, వర్గాలతో సంబంధం లేకుండా అందరికీ సేవలు అందిస్తూ స్నేహ, సేవ భావాలను పెంపొందిస్తూ ఉత్తమ నాయకులుగా ఆదర్శంగా నిలుస్తామని ఆర్యవైశ్య జాతి ఐక్యతా విలువలను జాగృత పరుస్తూ నా కుటుంబంతో కలిసి సానుకూల భావాలతో కృషి చేస్తానని నా మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను.

జైవాసవి...

రచన : An.నారాయణం తులసి స్వప్న

### వాసవి గాయిత్రి మంత్రం

ఓం వాసవాంబాయ విద్మహే:
కుసుమ పుత్రైశ్చ ధీమహి:
తన్నో వాసవి ప్రచోదయాత్

### వాసవి మూల మంత్రం

ఓమ్ హ్రీమ్ శ్రీమ్ క్లీమ్ ఐమ్ గ్లామ్
వమ్ వాసవి కన్యకే మహ్యాం
సర్వ సౌభాగ్యం వాసవి దేవ్యే నమ:

# VJI CHARTER GOVERNORS



**District V001J**
An. Alamuri Amarnadh



**District V002J**
An. Srikakulapu Kali Krishna



**District V003J**
An.Sreenadhu Venkata Madhava



**District V004J**
An. Badam N.V.Kamala Sri



**Guntur District**
An. Ranga Ratnasri



**East Godavari District**
An.Nagumalli Rajarao



**Kurnool District**
An. B. Shyam Sundar Gupta



**Prakasam District**
An. Sadu V. Praveen Kumar



**Chitoor District**
An. Grandhe Kanakaraj Manohar

## Calendar Of Events 2025-2026

| | | |
|---|---|---|
| 1. April 1st 2025 | Tuesday | Summer Water Camps |
| 2. April 23rd 2025 | Wednesday | INP Marriage Day |
| 3. May 7th 2025 | Wednesday | Ammavari Jayanthi |
| 4. June 21st 2025 | Saturday | Yoga Day |
| 5. July 14th 2025 | Monday | Business Day |
| 6. August 3rd 2025 | 1st Sunday | Friendship Day |
| 7. August 15th 2025 | Friday | Independence Day |
| 8. September 5th 2025 | Friday | Teachers Day |
| 9. October 2nd 2025 | Thursday | Gandhiji Jayanthi |
| 10. November 22nd 2025 | Saturday | Founders Birthday |
| 11. December 15th 2025 | Wednesday | Potti Sriramulu Vardhanti |
| 12. December 21st 2025 | 3rd Sunday | Sports Meet |
| 13. January 4th 2026 | Sunday | Rangoli Competition |
| 14. January 20th 2026 | Tuesday | Atmarpana Dinotsavam |
| 15. January 26th 2025 | Monday | Republic Day |
| 16. January 30th 2026 | Friday | Gandhiji Vardhanthi |
| 17. February 15th 2026 | Sunday | Maha Sivaratri |
| 18. March 8th 2026 | Sunday | Women's Day |
| 19. March 16th 2026 | Monday | Potti Sriramulu Jayanthi |
| 20. March 19th 2026 | Thursday | Ugadi-VJI Formation Day |

# VJI COACHES



An. Potta Swapna



An. Thanguturu Sruthi



An. Narayanam Thulasi Swapna



An. Ranga Ratnasri



An. Nadella Sreenivasulu



An. Grandhi G.Praveen



An. Annavarapu Sanchitha

## VJI TRAINERS



An. N. R.C.S Nageswara Rao



An. Vutukuri Kiran Kumar



An.Nulu Mohankumar



An.S. Venkata Praveenkumar



An. Gudiguntla Revathi



An. Ranga Chandrasekhar



An.Kaleplli Gouri Shankar



An. Kolla Santhi



An. Dr.Pindukuru Vasavi Devi



An.Gunda Naga Supraja



An. Donthu Naresh

## శ్రీ ధనలక్ష్మి విజయవాడ క్లబ్ సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ సేవా కార్యక్రమంలో భాగంగా మజ్జిగ పంపిణీ చేశారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆర్యన్ చక్క రత్నకుమారి, కార్యదర్శి ఆర్యన్ ఈశ్వరి దేవి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.








వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ చక్క రత్నకుమారి గారి అబ్బాయి రాజేష్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా హుడా కాలనీలో పిల్లలకు పెద్దలకు టిఫిన్ ప్యాకెట్స్ మరియు వాటర్ ప్యాకెట్స్ పంచడం జరిగింది.





# వాసవి జాగృతిఇంటర్నేషనల్

## CLUB SUPPLIES













































Fridge Magnet
&Paper weight

వివరాలు కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599,9281044599

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ వారి సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మి దుర్గా గారి ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు ఆర్యన్ మోటమర్రి మౌనిక గారు భక్తులందరికీ ఉండ్రాళ్ళు పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మి దుర్గా పుట్టినరోజు సందర్భంగా మల్లె పువ్వు మొక్క, దోసకాయ మొక్క నాటి అనంతరం గోసేవా చేశారు.




వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ వారు వారాహి అమ్మవారి నవరాత్రుల సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి ముత్తైదువులకు తాంబులం, ప్రసాదలు పంచిపెట్టారు.





# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## STATUES


















విగ్రహాలు కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599,9281044599

## THAILAND TRIP 2025

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో స్నేహాన్ని పెంపొందించుకునే కార్యక్రమంలో భాగంగా ఆహ్లాదకరమైన విదేశీ యాత్ర కార్యక్రమాన్ని డిజైన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 2024 అక్టోబర్ లో నాలుగు రోజులు పాటు మలేషియా యాత్రను 56 మంది సభ్యులతో చక్కటి ప్లానింగ్ తో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విదేశీ యాత్రను దిగ్విజయం చేయడం జరిగింది.

విదేశీ యాత్రలో భాగంగా ఈ సంవత్సరం 2025 జూన్ 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఐదు రోజులు పాటు థాయిలాండ్ విదేశీ యాత్రను చక్కటి ప్లానింగ్ తో డిజైన్ చేసి వెళ్ళడం జరిగింది. ఈ విదేశీ యాత్ర చక్కటి స్నేహపూర్వకమైనటువంటి వాతావరణంలో ఒక విదేశీ యాత్రకు వెళ్లి వచ్చాము అన్న సంతృప్తితో ఉండడానికి అవకాశం ఉన్న ఈ థాయిలాండ్ పరిమిత రిజిస్ట్రేషన్ లతో నిర్వహించారు. ఈ విదేశీ యాత్రను 46 మంది సభ్యులతో చక్కటి ప్లానింగ్ తో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విదేశీ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు.














133






Thailand Tour
2025








PATTAYA city
Thailand Tour
2025




USA
















东芭乐园
TROPICAL GARDEN
Thailand Tour





















# Registrations & Permissions






















**All birds find shelter during a rain. But eagle avoids rain by flying above the clouds.**

**Problems are common, but attitude makes the difference.**

**-A.P.J. Abdul Kalam**

## గెట్ టుగెదర్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V001J లోని వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మీ విజయవాడ, శ్రీ ధనలక్ష్మి విజయవాడ క్లబ్ జాగృతి ఫెలోషిప్ ప్రోగ్రాం ద్వారా రెండు క్లబ్ లు కలిసి గెట్ టుగెదర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చార్టర్ గవర్నర్ ఆర్యన్ అలమూరి అమర్నాధ్, కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు, డిప్యూటీ గవర్నర్ లలితా రాణి, జోన్ ఛైర్మన్ ఆర్యన్ తేలాప్రోలు వెంకట లక్ష్మి, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులు మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## అన్నదాన కార్యక్రమం

వాసవి జాగృతి క్లబ్ నవనంది వారి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా గారి తల్లిదండ్రుల పెళ్ళిరోజు సందర్భంగా చాబోలు వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





ఈ కార్యక్రమంలో చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా, కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ మలిపెద్ది నాగరాజు, క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ కురాకు శ్రీనివాస దత్తాత్రేయ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు రూపొందించి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు



గుప్పెడు బియ్యం



పల్లెకు పోదాం ఛలో ఛలో



విందు వినోదం



స్వచ్ఛభారత్




సహకారి (వడ్డీ లేని రుణాలు)




సామూహిక కళ్యాణమస్తు

# వాసవిజాగృతిఇంటర్నేషనల్






వాసవి వ్యాపార వికాస్

ట్రైనింగ్స్ & కౌన్సెలింగ్





















## వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని ప్రకాశం జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ సాదు వెంకట ప్రవీణ్ అధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ, క్లబ్ సభ్యులు కలిసి అన్నా కాంటీన్ నందు 8 రోజుల పాటు భోజనం టోకెన్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.













వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు అధ్యక్షులు ఆర్యన్ శివపురం హరికృష్ణ గారు వృద్ధాశ్రమం నందు కిరాణా సరుకులు, గవర్నమెంట్ హాస్పిటల్ నందు బ్రెడ్ పాక్కెట్స్, గోసేవా కార్యక్రమం మరియు కరాటే స్టూడెంట్స్ కి బిస్కెట్స్ పంపిణీ చేశారు.




























# స్కూల్ స్టూడెంట్స్ కి నోట్ బుక్స్

వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల మరియు MPP పాఠశాల నందు విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు.





ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి*VJF Dr. తిరివీధి వేణుగోపాల్, ICC ఆఫీసర్ ఆర్యన్ సూరే చెంచయ్య క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ శివపురం హరికృష్ణ, మరియు క్లబ్ సభ్యులు గర్రె పుల్లయ్య, గర్రె శ్రీధర్, గర్రె వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.









# బ్రహ్మ ముహూర్తం అంటే...

బ్రహ్మ ముహూర్తం అనే మాట మనం వింటూనే ఉంటాం. అది తెల్లవారుజాము సమయం అని అందరికీ తెలుసు. కానీ సరైన సమయం మాత్రం చాలా మందికి తెలియదు. అలాగే బ్రహ్మ ముహూర్తం నిద్రలేవాలని, పూజ చేయాలని పిల్లలు చదువుకోవాలని ఎందుకు సూచిస్తారో తెలుసుకుందాం. సూర్యోదయానికి ముందున్న 48 నిమిషాల సమయాన్ని ''బ్రహ్మ ముహూర్తం'' అంటారు. ఇది పూజలకు, జపాలకు, మంత్రసాధనకు విశిష్టమైనదని పూర్వులు చెప్పారు.



## ఆరోగ్యానికి, జ్ఞాపక శక్తికి...

మన శరీరంలోని జీవక్రియలన్నీ మన లోపల ఉండే జీవ గడియార సమయం ప్రకారం జరుగుతాయి. బ్రహ్మ ముహూర్తంలో మేలుకొనే వారికి జీవక్రియ సక్రమంగా సాగుతుంది. ఎందుకంటే ఉదయం వేళ మన శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఎక్కువ మోతాదులో విడుదల అవుతుంది.

ఈ హార్మోన్ మనలోనే ఒత్తిడి తగ్గించి జ్ఞాపక శక్తి పై సానుకూల ప్రభావం చూపిస్తుంది అందుకే విద్యార్థులు ఆ సమయంలో చదువుకుంటే బాగా గుర్తుంటుందని వారి జ్ఞాపకశక్తి పెరుగుతుందని విశ్వాసం ఉంది. అలాగే ఆ సమయంలో పరిసరాలు నిశ్శబ్దంగా ఉంటాయి. కాబట్టి చదివినది నేరుగా మెదడులో నిక్షిప్తం అవుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

రాత్రి తొందరగా నిద్రపోయి, సూర్యోదయానికి ముందే లేచేవారికి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా రావొంటోంది ఆయుర్వే దం. రాత్రంతా చెట్లు విడుదల చేసిన ఆక్సిజన్... వేకువ జామున కాలుష్యం బారిన పడకుండా ఎక్కువ పరిమాణంలో మనకు అందుబాటులో ఉండేది బ్రహ్మ ముహూర్త సమయంలోనే. ఉదయం నడుకకు వెళ్ళేవారికి ఇది చాలా ఉపయోగంగా ఉంటుంది. ప్రతిరోజూ సూర్యోదయాన్ని చూసే అలవాటు ఉన్నవారి గుండె, మెదడు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటాయి. లేలేత సూర్యకిరణాలు మన పైన ప్రసరించడం వల్ల ఎంతో ఉపయోగం ఉంది. సూర్యరశ్మిలో ఉండే "విటమిన్ డి'' మన ఎముకలు బలంగా ఉండడానికి దోహదం చేస్తుంది.

## బనగానపల్లి క్లబ్ సెక్రెటరీ పుట్టినరోజు వేడుకలు

వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి సెక్రెటరీ ఆర్యన్ నూకల శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా వేడుకలు నిర్వహించి, 5 లైఫ్ టైమ్ మెమ్బర్షిప్ లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ICC ఆఫీసర్ ఆర్యన్ గుండా నాగ సుప్రజ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## గోధుమలతో వాయనం సమర్పణ

వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారి ఆధ్వర్యంలో ICC ఆఫీసర్ ఆర్యన్ గుండా నాగ సుప్రజ, క్లబ్ అధ్యక్షురాలు ఆర్యన్ వేముల శోభా దేవి మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మవారికి గోధుమలతో వాయనం సమర్పించారు.







## బనగానపల్లిలో అమ్మవారి పూజ కార్యక్రమం

వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారి ఆధ్వర్యంలో శాకాంబరి అవతారంలో ఉన్న జంబులమ్మ తల్లికి కలశాలతో అమ్మవారికి అభిషేకం మరియు పూజ కార్యక్రమాలు నిర్వహించిముత్తైదువులందరికి పసుపు కుంకుమలు అందజేశారు. అనంతరం లలితాదేవి పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్యం గారిచే ప్రవచనాలు చెప్పించి అన్నప్రసాద వితరణ చేశారు.

















# విజయానికి మార్గాలు

ఎందులోనైనా విజయం సాధించాలంటే మంచి క్రమశిక్షణతో పాటు సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలి వీటితోపాటు కొన్ని నైపుణ్యాలను కూడా మెరుగుపరుచుకోవాలి.

- వినడం, మాట్లాడడం, స్పందించడం అనేది విషయ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తాయి. ముందుకు సాగేందుకు దిశానిర్దేశం చేస్తాయి. అనుకున్నది సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.
- భావోద్వేగాలను నియంత్రించుకోవడం అలవాటు చేసుకోవాలి. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి.



- లక్ష్యసాధన కోసం స్వీయ ప్రేరణ అత్యవసరం ఏదైనా సాధించాలని తపన ముందుకు నడిపిస్తుంది.
- సమయపాలన అనేది ఎన్నో పనులను సఫలీకృతం చేస్తుంది. ఉత్పాదకతను మెరుగుపరిచి వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడుతుంది.
- ఆలోచన విధానాన్ని సానుకూలంగా మార్చుకోవాలి సత్సంబంధాలను ఏర్పరుచుకోవాలి. వ్యక్తిగత బలహీనతలను అధిగమించే ప్రయత్నం చేయాలి.
- ఏదైనా సమస్య ఎదురైనప్పుడు విశ్లేషణాత్మకంగా ఆలోచించి పరిష్కం పరిష్కార మార్గాన్ని అన్వేషించాలి.
- మార్పులను స్వీకరించడం అలవాటు చేసుకోవాలి. వాటికి  అనుకూలంగా నడుచుకోవడం కొత్త సవాలను ఎదుర్కోవడం అనేది  విజయానికి చేరువచేస్తాయి.

## నరసరావుపేట క్లబ్ ఓరియంటేషన్

గుంటూరు జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ రంగా రత్నశ్రీ గారు నరసరావు పేటలో VJI గురించి ఓరియంటేషన్ చేశారు. ఓరియంటేషన్ కి వచ్చిన వారి నుండి మంచి స్పందన లభించి క్లబ్ పెట్టడానికి మహిళలు ముందుకు వచ్చారు.





ఈ ఓరియెంటేషన్ కార్యక్రమం లో గవర్నర్ తో పాటు ICC ఆఫీసర్స్ An. తుమ్మల వెంకట సాయి నాగభూషణం గారు, An.గుడివాడ రవీంద్రకుమార్ గారు, VMC ఇంచార్జ్ An. రంగా చంద్రశేఖర్ గారు, డిప్యూటీ గవర్నర్ An. మద్ది రాకేష్ గారు పాల్గొన్నారు.

## బనగానపల్లి క్లబ్ ఓరియెంటేషన్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గుండా నాగ సుప్రజ, వైస్ గవర్నర్ శ్రీ రామ సుబ్రహ్మణ్యం, ప్రెసిడెంట్ వేముల శోభా దేవి మరియు కర్నూలు జిల్లా గవర్నర్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా కలిసి క్లబ్స్ లో కార్యక్రమాల గురించి చర్చించి, కొత్త సభ్యత్వాలు కొత్త క్లబ్బులు ఏర్పాటు చేయడానికి మీటింగ్ ఏర్పాటు చేశారు.






# విశాఖపట్నం జిల్లాలో డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ మరియు 6 నూతన క్లబ్ ల ప్రమాణస్వీకారం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V004 J ఆధ్వర్యంలో జిల్లా కేబినెట్ ప్రమాణస్వీకారాలు, క్లబ్ ప్రారంభోత్సవాలు మరియు $V^3$ (వాసవి వ్యాపార వికాస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్, చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ, ఇంటర్నేషనల్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఆర్యన్ క్రౌన్* VJF కొల్లూరు కామరాజు, $V^3$ ఛైర్మన్ ఆర్యన్ అడ్డగళ్ళ సునీత గారిని వేదిక పైకి ఆహ్వానించుకొని అమ్మవారి పూజ కార్యక్రమం మరియు ప్రార్థనతో మొదలుపెట్టారు.











# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

ప్రమాణస్వీకార కార్యక్రమంలో భాగంగా ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ మరియు ICC ఆఫీసర్స్ సమక్షంలో

1) వాసవి జాగృతి క్లబ్ విశాఖ పరివార్
2) వాసవి జాగృతి క్లబ్ విశాఖ గ్రీన్ సిటీ
3) వాసవి జాగృతి క్లబ్ విశాఖ నవరత్నస్
4) వాసవి జాగృతి క్లబ్ విశాఖ వారియర్స్
5) వాసవి జాగృటి క్లబ్ గాజువాక సమైక్యత
6) వాసవి జాగృతి క్లబ్ విశాఖ కోహినూర్

నూతన క్లబ్ లు ఆవిష్కరించారు.















ప్రమాణస్వీకారంలో భాగంగా 30 మంది డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కేబినెట్ సెక్రెటరీగా – చక్కా బంగార్రాజు, కేబినెట్ ట్రేజరర్ – మానేపల్లి సుగుణ కుమార్, వైస్ గవర్నర్ – కనుమూరి శ్రీనివాస రామరావు, వైస్ గవర్నర్ – Dr. P. V. S. N. సాంబ మూర్తి, డిప్యూటీ గవర్నర్ – కందుల సోమ సుందర రావు, డిప్యూటీ గవర్నర్ – కందుల మధు బాబు, జోన్ ఛైర్మన్ – అనుముల తులసి రామ్ ప్రసాద్ మరియు జోన్ ఛైర్మన్ – సామా ఉదయ నాగ రాజు ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు.











విశాఖ వనితాస్ పేరుతో V³ బిజినెస్ గ్రూప్ ప్రారంభించారు. ఈ V³ బిజినెస్ గ్రూప్ శ్రీ పైడా కృష్ణ ప్రసాద్ గారి చేతుల మీదగా ఆవిష్కరించారు.








# గర్తపురి బిజినెస్ మీట్

వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారి ఆధ్వర్యంలో $V^3$ గర్తపురి బిజినెస్ గ్రూప్ యొక్క 14వ సమావేశం నిర్వహించుకున్నారు. బిజినెస్ గ్రూప్ లోని సభ్యుల సమిష్టి కృషి ఫలితంగా ఇప్పటివరకు 4 కోట్ల రూపాయిల బిజినెస్ జరిగింది. ఈ కార్యక్రమంలో చార్టర్ గవర్నర్ ఆర్యన్ రంగా రత్నశ్రీ, $V^3$ ఇంచార్జ్ ఆర్యన్ రంగా చంద్రశేఖర్ మరియు $V^3$ గర్తపురి బిజినెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







## 4వ శనివారం బిజినెస్ మీట్

వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారి $V^3$ గర్తపురి బిజినెస్ గ్రూప్ యొక్క 15 వ సమావేశం గుంటూరులో ఏర్పాటు చేశారు. $V^3$ గర్తపురి బిజినెస్ గ్రూప్ సభ్యుల సమిష్టి కృషి ఫలితంగా ఇప్పటివరకు 4 కోట్ల 2లక్షల రూపాయల బిజినెస్ జరిగింది. ఈ కార్యక్రమంలో $V^3$ ఇంచార్జ్ ఆర్యన్ రంగాచంద్రశేఖర్ మరియు బిజినెస్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.








## ఛైర్మన్ ఫర్ వ్యాపారస్తుల దినోత్సవం






VASAVI JAGRUTI INTERNATIONAL

Date: 28/06/2025

**Letter of Appointment**

By virtue of the powers vested with me as the International President of **Vasavi Jagruti International**, it is our pleasure to officially appoint

**An. VJF* Gudipati Ramesh Babu**
**as**
**Chairman for Vyaaparastula Dinotsavam**

This appointment is made in recognition of your exemplary commitment to community service, leadership, and your deep-rooted association with our organization's values.

As a Chairman for Vyaaparastula Dinotsavam, you are entrusted with the responsibility of overseeing the activities, development, and growth of the organization in Vasavi Jagruti International.

As a Chairman, your Leadership will be governed by the rules and regulations of Vasavi Jagruti International from a period of June 28th 2025 to March 31st 2026. We trust that you will carry out your duties with the utmost dedication and integrity.

We wish you great success in your new role and look forward to the positive impact in Organisation.

Thanking You,

For
VASAVI JAGRUTI INTERNATIONAL

An. Vasavi Jagruti*VJF
**Dr Tiriveedhi Venugopal**
International Founder President



**Chairman**
**An. VJF*Gudipati Ramesh Babu**
**Vyaaparastula Dinotsavam**

సమాజంలో వ్యాపారాన్ని కూడా సమాజ సేవలా భావిస్తూ క్రమశిక్షణతో వారు బ్రతుకుతూ... పదిమందిని బ్రతికిస్తూ అమ్మవారి ఆజ్ఞను పాటిస్తున్న ఆర్యవైశ్య వ్యాపారస్తులకు గౌరవాన్ని కల్పించాలనే సదుద్దేశంతో JULY 14 వ తేదీని వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు వ్యాపారస్తుల దినోత్సవం గా గుర్తిస్తూ... వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి మొట్టమొదటి ICON లో నిర్ణయం తీసుకోవడం జరిగినది.

జులై 14 వ తేదీన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు సంవత్సర కాలం పాటు మీకు నిత్యవసరాలు, మందులు, వస్త్రాలు, బంగారాలు, ఫ్యాన్సీ ఇలా మీ దైనందిన జీవితంలో సేవలందించి... సహకరించిన ఆర్యవైశ్య వ్యాపారస్తులకు ఆరోజు మీరు శాలువాతో గాని, కండువాతో గాని, మెమొంటోతో గాని, చిన్న బహుమతితో గాని సత్కరించి వారి యొక్క సేవలను గుర్తించి... గౌరవించాలని కోరుకుంటున్నాము.

మీ
ఆర్యన్ వాసవి జాగృతి *VJF
Dr. తిరివీధి వేణుగోపాల్
ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్

## శిరోజాల సంరక్షణ

పోషకాహార లోపం, రసాయన ఉత్పత్తుల వాడకం, వాతావరణ కాలుష్యం లాంటి కారణాల వల్ల శిరోజాలు రాలిపోతూ ఉంటాయి. మంచి ఆహారం తీసుకుంటూ.... పరిశుభ్రతతో పాటు చిన్న చిట్కాలు పాటించి జుట్టు ఒత్తుగా పొడవుగా పెరిగేలా చేసుకోవచ్చు. ఆ చిట్కాలు ఇవే...

- తలలో రక్త ప్రసరణ సజావుగా జరిగితే శిరోజాలు బలంగా ఉంటాయి. తలను వ్యతిరేక దిశలో దువ్వాలి. అంటే జుట్టు మొత్తని ముఖం వైపునకు పరచి మెడ వెనకనుంచి ముందుకు దువ్వాలి. ఇలా రోజు ఐదు నిమిషాలు దిగుతూ ఉంటే జుట్టు రాలడం ఆగుతుంది.



- ఆముదం కొబ్బరి నూనె బాదం నూనెలో ఒక్కదాన్ని కొద్దిగా వేడి చేయాలి. వేళ్ళతో నూనెను తీసుకుంటూ తరంతా మర్ధన చేయాలి. తర్వాత శిరోజాలను దగ్గరకు చేర్చి ముడి పెట్టాలి లేదంటే వదులుగా అల్లుకోవచ్చు. ఇలా రెండు గంటలు ఉంచుకున్న తర్వాత గోరువెచ్చని నీళ్లతో తల స్నానం చేయాలి. వారానికి రెండుసార్లు ఇలా చేస్తూ ఉంటే కుదుళ్ళు బలపడతాయి. శిరోజాలకు పోషణ లభిస్తుంది. జుట్టు పొడవుగా పెరుగుతుంది.
- షాంపూతో రోజు తల స్నానం చేయకూడదు. అలా చేస్తే జుట్టు బలహీనమై రాలిపోతుంది. వారానికి మూడుసార్లు మాత్రమే షాంపును ఉపయోగించాలి. సల్ఫేట్ పారాబన్ లాంటి రసాయనాలు తక్కువగా ఉండే తేలిక పారశాల వాడాలి. షాంపూను చిన్న గిన్నెలో వేసి కొన్ని నీళ్లు కలిపి వేళ్ళతో కొద్దికొద్దిగా తీసుకుంటూ జుట్టుకు, మాడుకు పట్టించాలి. చేత్తో సున్నితంగా రుద్దుతూ శిరోజాలను శుభ్రం చేసుకోవాలి. మరి వేడిగా కాకుండా గోరువెచ్చని నీళ్లతో మాత్రమే తల స్నానం చేయాలి.
- తరచూ కండిషనింగ్ చేయడం వల్ల జుట్టు చక్కగా పెరుగుతుంది. ఎందుకోసం నాణ్యమైన కండిషనర్ను ఉపయోగించవచ్చు. లేదంటే ఇంట్లోనే హెయిర్ మాస్క్ ను తయారు చేసుకొని వాడవచ్చు. దీనికోసం గిన్నెలో రెండు చెంచాల పెరుగు ఒక చెంచా కొబ్బరి నూనె వేసి బాగా కలపాలి.
- ఈ మిశ్రమాన్ని తలంతా పట్టించి గంట తర్వాత తలస్నానం చేయాలి. మూడు రోజులకు ఒకసారి ఇలా చేస్తూ ఉంటే తగినంత తేమ అంది జుట్టు ఒత్తుగా పెరగడమే కాకుండా నల్లగా మెరుస్తుంది.
- కనీసం 10 వారాలకు ఒకసారి శిరోజాల చివర్లు కత్తిరించాలి. దీనివల్ల జుట్టు చెట్ల కుండా పొడిబారకుండా ఉంటుంది. వేగంగా పెరిగి అందంగా కనిపిస్తుంది.

# డిప్యూటీ గవర్నర్ విజిట్

వాసవి జాగృతి క్లబ్ అమలాపురం వారు డిప్యూటీ గవర్నర్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ గవర్నర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ పసలపూడి సత్యనారాయణ గారి తండ్రి వర్ధంతి సందర్భంగా శ్రీ హరి మన వికాస్ కేంద్రానికి మరియు వృద్ధాశ్రమానికి దుప్పట్లు, టవల్స్, కిరాణా సామాగ్రి, కూరగాయలు, బియ్యం మరియు గౌతమి మహర్షి గోశాల నందు తౌడు బస్తాలు అందజేశారు.






డిప్యూటీ గవర్నర్ విజిట్ లో ముఖ్య అతిధిగా ఆర్యన్ చక్కా ప్రవీణ్, ICC ఆఫీసర్ ఆర్యన్ నంబూరి నరేష్, క్లబ్ అధ్యక్షులు,కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







# గుప్పెడు బియ్యం



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మరియొక ప్రోగ్రాం *గుప్పెడు బియ్యం* పథకం. ఈ పథకం ద్వారా సమాజంలో ఉన్న పేదవారికి ఆహారాన్ని అందించాలని సదుద్దేశంతో మన ముందుకు తీసుకువచ్చిన ఒక మంచి పథకం.

క్లబ్ లో ఉన్నటువంటి సభ్యులందరూ ఆహారాన్ని తయారు చేసుకునే ప్రక్రియలో భాగంగా అన్నం వండుకోవడానికి బియ్యాన్ని పక్కన పెట్టుకుంటారు. అలా పక్కన పెట్టిన బియ్యం లోంచి మీకు తోచినంత ఒక *గుప్పెడు (పిడికెడు) బియ్యాన్ని* ఒక క్లాత్ బ్యాగ్ లో పోసి పక్కన పెట్టుకుని, ఇలా ప్రతిరోజు ఆ బ్యాగులో పోసిన బియ్యాన్ని ప్రెసిడెంట్ గారు సూచించిన నెలలో ఒక రోజు ఆ బియ్యాన్ని ఒక వృద్ధాశ్రమానికి గాని, అనాధాశ్రమానికి గాని, ఒక స్కూలుకు కానీ, హాస్టల్ కి గాని, ఒక గుడికి గాని అందరి మెంబర్స్ దగ్గర నుండి కలెక్ట్ చేసి ఒకేసారి అందించడం జరుగుతుంది.

ఇలా నెల రోజులు కలెక్ట్ చేసిన బియ్యాన్ని అలా ఇవ్వడం ద్వారా ఆ వృద్ధాశ్రమం, అనాధాశ్రమాల్లో జరిగే అన్నదాన కార్యక్రమంలో క్లబ్బులో ఉన్నటువంటి సభ్యులందరూ పాల్గొన్నట్టుగా జరుగుతుంది. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అన్న పెద్దవారి సూచనలను పాటిస్తూ మనకు ఆత్మ సంతృప్తి కలిగే ఈ మహత్తర కార్యక్రమానికి క్లబ్లో ఉన్నటువంటి ప్రతి సభ్యుడు క్లబ్ అధ్యక్షునికి సహకరించి ఈ *గుప్పెడు బియ్యం* కార్యక్రమంలో పాలుపంచుకోవాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని పలు జిల్లాలో గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమం

వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి దుర్గా వారు గుప్పెడు బియ్యం కార్యక్రమంలో భాగంగా క్లబ్ సభ్యుల నుంచి సేకరించిన బియ్యాన్ని కార్మికులకు అందజేశారు.






వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధ గారు గుప్పెడు బియ్యం కార్యక్రమంలో భాగంగా క్లబ్ సభ్యుల నుంచి సేకరించిన 26 కేజీల బియ్యం బస్తాలను అమావాస్య రోజున ఆలయ వ్యవస్థాపకులు స్వామీజీ శ్రీ వాసుదేవనందగిరి గారికి అన్నదాన నిమిత్తం అందజేశారు.







# గుప్పెడు బియ్యం

వాసవి జాగృతి క్లబ్ నవనంది చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ ఆర్యన్ కురాకు శ్రీనివాస దత్తాత్రేయ మరియు క్లబ్ సభ్యులు ప్రతి రోజు సేకరించిన గుప్పెడు బియ్యాన్ని అమావాస్య రోజున ప్రసాదంగా వండించి గాంధీ చౌక్ కూడలీ నందు బాటసారులకు అన్నప్రసాద వితరణ చేశారు.







వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరి కృష్ణ గారు గుప్పెడు బియ్యం కార్యక్రమంలో భాగంగా క్లబ్ సభ్యుల నుంచి సేకరించిన బియ్యాన్ని సంజీవని అనాధ ఆశ్రమానికి అందజేశారు.





# పల్లెకు పోదాం ఛలో ఛలో



పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అని పెద్దలు మహానుభావులు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు పల్లెకి పోదాం ఛలో ఛలో అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ రోజుల్లో అందరూ పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్నారు అటువంటి వారికి పల్లెల యొక్క విలువ వారి యొక్క జీవన విధానం... ఆహ్లాదకరమైన వాతావరణం... అక్కడ జరుగుతున్నటువంటి వ్యవసాయం పశుపోషణ సంబంధ బాంధవ్యాల గురించి తెలియని పరిస్థితిలో ఉన్నారు. వారందరికీ వీటిపై అవగాహన కలిగించాలని ఉద్దేశంతో పల్లెకు పోదాం ఛలో ఛలో అనే కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి జాగృతి సభ్యులు వారి వారి పుట్టిన ఊరు పల్లెటూరు అయితే ఆ పల్లెకు కుటుంబంతో కలిసి సంవత్సరంలో ఒకరోజు ఈ కార్యక్రమంలో భాగంగా ఆ పల్లెను సందర్శించి అక్కడ ఉన్నటువంటి బంధువులను గాని స్నేహితులని గాని కలుసుకొని పిల్లలకు వీటిపై అవగాహన కల్పించి మధురమైన జ్ఞాపకాలు ఉండేలా చేయాలని కోరుకుంటున్నాను.

# పల్లెకు పోదాం ఛలో ఛలో

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని ప్రకాశం జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ సాదు వెంకట ప్రవీణ్ ఆధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారు కాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ భాగంగా మొట్టమొదటి సారిగా పల్లెకు పోదాం ఛలో ఛలో ప్రోగ్రాం నిర్వహించారు.








పల్లెకు పోదాం ఛలో ఛలో ప్రోగ్రాంని తిమ్మాపురం గ్రామంలోని దేవాలయం వారి సహకారంతో నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో ICC ఆఫీసర్స్ ఆర్యన్ సూరే చెంచయ్య, ఆర్యన్ బాదం వెంకటేశ్వర్లు, క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ శివపురం హరికృష్ణ, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.












## విశాఖపట్నం కేబినెట్ మీటింగ్

## నవ జాగృతి ఆరంభం విశాఖలో

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V004 J చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ గారి ఆధ్వర్యంలో మొట్టమొదటి కేబినెట్ మీటింగ్ (నవ జాగృతి) మరియు ఆరంభం సక్సెస్ మీట్ విశాఖలో నిర్వహించారు.






కేబినెట్ మీటింగ్ లో భాగంగా ముఖ్య అతిధిగా ఆర్యన్ గోల్డెన్ *VJF నాగసూరి మురళి మోహన్ రావు, ICC ఆఫీసర్స్ ఆర్యన్ క్రౌన్*VJF కొల్లూరు కామరాజు, అడ్డగళ్ళ సునీత దేవి, అడ్డగళ్ళ వేవే గుప్తా, కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ చక్కా బంగార్రాజు, కేబినెట్ ట్రేజరర్ ఆర్యన్ మానేపల్లి సుగుణ కుమార్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ మరియు క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులు మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


















## విందు వినోదం



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ యొక్క ప్రధాన ఆశయాలలో భాగమైన స్నేహాన్ని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా విందు వినోదం అనే కార్యక్రమాన్ని రూపకల్పన చేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు ఒక సంవత్సర కాలంలో ఒకసారి సభ్యులందరితో కూడి ఒకే చోట కుటుంబ సభ్యులతో కలిసి విందును ఆరగించి అనంతరం ఒక వినోద కార్యక్రమానికి సంబంధించిన సినిమా కానీ, సభ్యుల మధ్య వినోదానికి సంబంధించిన కాంపిటెషన్స్ గాని నిర్వహించి వారి మధ్య స్నేహపూర్వకమైనటువంటి వాతావరణం మరింతగా పెంపొందించేలా చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

ఇప్పటికే కొన్ని క్లబ్బులు వారు ఈ విందు వినోదం అనే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు నిర్వహించిన క్లబ్బుల వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ... మిగిలిన క్లబ్బులు వారు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము.

## విందు వినోదం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V001J చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్ గారి ఆధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మీ విజయవాడ, వాసవి జాగృతి క్లబ్ ధనలక్ష్మి విజయవాడ క్లబ్ ల సమ్మేళనంతో కాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా విందు వినోదం ప్రోగ్రాంని మొట్టమొదటి సారిగా నిర్వహించారు.




విందు వినోదం ప్రోగ్రాంలో భాగంగా కానూరు లోని ధియేటర్ నందు కన్నప్ప సినిమాకు వెళ్ళి అనంతరం విందులో భాగంగా క్లబ్ సభ్యులతో కలిసి హోటల్ కు వెళ్ళి విందు చేశారు. ఈ ప్రోగ్రాంలో శ్రీ ధనలక్ష్మి క్లబ్, శ్రీ లక్ష్మీ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.








# యోగ డే

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని పలు జిల్లాలో వివిధ క్లబ్ లు అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించారు.

వాసవి జాగృతి క్లబ్ దూబచర్ల వారు యోగ డే సందర్భంగా యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను తెలిపారు.





వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారు యోగ డే సందర్భంగా మెడిటేషన్ మరియు యోగాసనాలు వేశారు. యోగ గురువు గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ICC ఆఫీసర్ ఆర్యన్ గుండా నాగ సుప్రజ, VJI ట్రైనర్ ఆర్యన్ పిండుకూరు వాసవి దేవి, క్లబ్ అధ్యక్షురాలు ఆర్యన్ వేముల శోభా దేవి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం వారు యోగ డే సందర్భంగా గురూజీ పచ్చవ రామకృష్ణ గారు క్లబ్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం క్లబ్ తరుపున గురువు గారికి సన్మానం చేశారు.




వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారు యోగ డే సందర్భంగా క్లబ్ సభ్యులతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ICC ఆఫీసర్స్ ఆర్యన్ సూరే చెంచయ్య, బాదం వెంకటేశ్వర్లు, క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ మరియు వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ వారు యోగ డే సందర్భంగా కృష్ణలంక లోని ఇస్కాన్ టెంపుల్ లో యోగా గురువు మరియు మాతాజీ గారు యోగా క్లాస్ లో పాల్గొని యోగ చేశారు, అనంతరం యోగ గురువు గారిని మరియు మతాజీ గారిని ఘనంగా సన్మానించారు.








# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ డే సందర్భంగా ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధ మరియు క్లబ్ సభ్యులు కలిసి యోగాసనాలు, వేసి వాటి వల్ల ప్రయోజనాలు తెలుసుకున్నారు. అనంతరం యోగ గురువు ప్రవీణ గారికి సన్మానం చేశారు.






వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ యోగ డే సందర్భంగా పెనమలూరు యోగ గురువు తులసి కృష్ణ గారు పిల్లల చేత ఆసనాలు వేయించి, మెడిటేషన్ చేయించారు. అనంతరం క్లబ్ సభ్యులు అందరు కలిసి గురువు గారికి చిరు సత్కారం చేశారు.






వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి విజయవాడ వారు యోగ డే సందర్భంగా ప్రెసిడెంట్ ఆర్యన్ గోనుగుంట్ల మీనాక్షి మరియు క్లబ్ సభ్యులు కలిసి కామకోటి నగర్ లోని ధ్యాన మందిరంలో యోగ చేశారు. క్లబ్ సభ్యులు అందరు కలిసి గురువు గారిని సన్మానించుకున్నారు.





## స్టూడెంట్ కి స్కాలర్షిప్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని ఆర్యన్స్ అందరి సహకారంతో విజయవాడలోని మన ఆర్యవైశ్య సోదరుడు ఎండూరి వెంకటేశ్వర గారి కుమార్తె ప్రవీణ చదువు నిమిత్తం 10,000 రూపాయిల స్కాలర్షిప్ ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి చేతుల మీదగా అందరి సమక్షంలో అందజేయడం జరిగింది.





## హనుమాన్ జంక్షన్ లో అమ్మవారి పూజ కార్యక్రమం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V001J లో వాసవి జాగృతి క్లబ్ హనుమాన్ జంక్షన్ వారి ఆధ్వర్యంలో వాసవి అమ్మవారి జన్మనక్షత్రం సందర్భంగా హనుమాన్ జంక్షన్ వాసవి అమ్మవారి ప్రార్థన మందిరంలో అమ్మవారికి పల్లకి సేవ మరియు అభిషేకం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం మరియు దేవాలయం సేవాట్రస్ట్ వారికి స్టీల్ ప్లేట్స్ మరియు గ్లాసులు అందజేశారు.







VASAVI JAGRUTI INTERNATIONAL

Date: 27/06/2025

Appointment Letter

With immense pleasure and in the interest of strengthening our organization further, I, An. Vasavi Jagruti*VJF Dr. Tiriveedhi Venugopal, Founder President of Vasavi Jagruti International, hereby officially announcing An. Crown*VJF Kolluru Kamaraju, our International Communication Officer, is henceforth entrusted with the main and active responsibility of coordinating and overseeing:

1. Inauguration & Monitoring of ICC Officers' Home Clubs in respective regions and Districts.

An. Crown*VJF Kolluru Kamaraju commitment, communication excellence, and passion towards community service have been remarkable, and this new responsibility is a reflection of the organization's trust in his leadership and coordination abilities.

All Vasavi Jagruti International members, office bearers, regional and local club leaders are hereby requested to extend their full cooperation and support to An. Crown*VJF Kolluru Kamaraju in his efforts to expand our mission and values globally.

Let us move forward with unity and service-mindedness to make Vasavi Jagruti International a global symbol of progress and pride.

With Best Regards,

For
Vasavi Jagruti International

An.Vasavi Jagruti*VJF
Dr. Tiriveedhi Venugopal
International Founder President



**An. Crown*VJF Kolluru Kamaraju**
**International Communication Officer**

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని మన ఇంటర్నేషనల్ కమ్యూనికేషన్  ఆఫీసర్ అయిన ఆర్యన్ క్రౌన్ *VJF కొల్లూరు కామరాజు గారిని నూతన నూతన సభ్యత్వాలు కొరకు మరియు మన ఐసీసీ ఆఫీసర్స్ యొక్క హోమ్ క్లబ్బుల ఏర్పాటు యొక్క బాధ్యతను అధికారికంగా అప్పగించాము.

ఈ కార్యక్రమానికి మన ఐసీసీ ఆఫీసర్స్ అందరూ ఆయనకు సహకరించవలసిందిగా కోరుచున్నాము.

మీ
ఆర్యన్ వాసవి జాగృతి *VJF
Dr. తిరివీధి వేణుగోపాల్
ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్

## వాసవి జాగృతి క్లబ్ వారాహి దర్శి వారి సేవా కార్యక్రమం

వాసవి జగృతి క్లబ్ వారాహి దర్శి వారి ఆధ్వర్యంలో ఆర్యన్ సూరే సుశాల గారి పుట్టినరోజు సందర్భంగా కేబినెట్ ట్రేజరర్ ఆర్యన్ సూరే మహేష్ గారు దర్శి NSC పాఠశాల నందు విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు ఆర్యన్ లక్ష్మి సుచరిత, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం

వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం మరియు ఆదిత్య డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోల్డెన్ *VJF నాగసూరి మురళి మరియు శ్రీఆదిత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆర్యన్ అనురాధ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.






## వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ తరుపున ఒన్ టౌన్ రథం సెంటర్ దగ్గర గల అప్పన వెంకట కృష్ణయ్య ధర్మ సత్రం నందు జిల్లా కార్యదర్శి ఆర్యన్ సిల్వర్*VJF అప్పన సాయిబాబు గారి సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు.





వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V001J లోని కేబినెట్ టీం జూన్ 14న అందరు కలిసి వన్ టౌన్ రథం సెంటర్ నందు అప్పన వెంకట కృష్ణయ్య ధర్మ సత్రం నందు జిల్లా అభివృద్ధి గురించి మరియు కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడానికి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.










## అమ్మవారికి సారె సమర్పణ

వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారు శ్రీ కాశీ అన్నపూర్ణ అమ్మవారికి ఆషాదమాసం సందర్భంగా ఆషాడమాస సారె ఫౌండర్స్ క్లబ్ సభ్యులు మరియు కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ సిల్వర్*VJF అప్పన సాయిబాబు, మధురవాణి దంపతులు కోలాటంతో, మేళతాలతో అమ్మవారికి సారె సమర్పించారు.





అమ్మవారి సారె కార్యక్రమంలో కేబినెట్ ట్రేజరర్ ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ కుమార్, చంద్రిక వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి, శ్రీ దుర్గా విజయవాడ, శ్రీ ధనలక్ష్మి క్లబ్స్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులు మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.








# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## జై భజరంగభళి

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V004J చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ గారి ఆధ్వర్యంలో JUNE 24th & JUNE 28th తారీకున అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.








ఈ కార్యక్రమంలో చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ, ICC ఆఫీసర్స్ ఆర్యన్ అడ్డగళ్ళ సునీత, అడ్డగళ్ళ వేవే గుప్తా, కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ చక్కా బంగార్రాజు, నటరాజ్ క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ గరుడ కృష్ణ, విశాఖ కోహినూర్ అధ్యక్షురాలు ఆర్యన్ అనుముల రాగ దీపిక మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.













వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V001J చార్టర్ గవర్నర్ ఆర్యన్ అలమూరి అమర్నాధ్ గారి ఆధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ హనుమాన్ జంక్షన్ తరుపున అభయాంజనేయ స్వామి దేవస్థానం లో JUNE $24^{th}$ & JUNE $28^{th}$ తారీకున హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.








ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ చామర్తి లోకనాధ్, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.















# కర్నూలు జిల్లాలోని ఓరియంటేషన్ లు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని కర్నూలు జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా ఆధ్వర్యంలో జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ ఆర్యన్ మల్లిపెద్ది నాగరాజు, డిప్యూటీ గవర్నర్ ఆర్యన్ బొగ్గరపు పుష్పలత కలిసి నూతన సభ్యత్వాలు కోసం కిరాణా షాపు, సెల్ పాయింట్లు సందర్శించి మన సంస్థ గురించి వివరించగా సంస్థ నందు సభ్యత్వం పొందుతామని వారు సానుకూలంగా స్పందించడమైనది.





వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ట్రేజరర్ ఆర్యన్ 4*VJF Dr. సుంకు చంద్రశేఖర్ గుప్తా కర్నూలు జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా, డిప్యూటీ గవర్నర్ ఆర్యన్ బొగ్గరపు పుష్పలత, జిల్లా కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ మల్లిపెద్ది నాగరాజు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్, ICC ఆఫీసర్స్ కలిసి నూతన సభ్యత్వాలు మరియు నూతన క్లబ్ ల గురించి చర్చించారు.





## కారంపూడి ఓరియంటేషన్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని గుంటూరు జిల్లా కారంపూడిలో ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి*VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారు ఓరియంటేషన్ ఇచ్చారు. ఓరియంటేషన్ కి వచ్చిన వారి నుండి మంచి స్పందన లభించి లైఫ్ టైమ్ మెమ్బర్షిప్ లు తీసుకున్నారు.








## వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం వారి వారి సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి చేతుల మీదగా మున్సిపల్ స్వీపర్లు చెన్నయ్య, మరియమ్మ లకు బియ్యము, బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యన్ 2*VJF దారా శ్రీనివాస్, ICC ఆఫీసర్ ఆర్యన్ నారాయణం తులసి స్వప్న, నారాయణం మురళి కృష్ణ పాల్గొన్నారు.




## ప్రకాశం జిల్లాలోని వాసవి జాగృతి నూతన క్లబ్ కంభం ప్రమాణస్వీకార కార్యక్రమం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ సాదు వెంకట వెంకట ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో జూన్ 28-06-2025న వాసవి జాగృతి క్లబ్ కంభం నూతన క్లబ్ An. ఐత కృష్ణ అధ్యక్షతన వాసవి జాగృతి క్లబ్ కంభం నూతన క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం శ్రీ వాసవి కళ్యాణమండపం నందు అంగరంగా వైభవంగా నిర్వహించారు.







ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్, ఇంటర్నేషనల్ సెక్రెటరీ ఆర్యన్ నాదేళ్ళ శ్రీనివసూలు, చార్టర్ గవర్నర్ ఆర్యన్ సాదు వెంకట ప్రవీణ్ కుమార్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## ప్రకాశం జిల్లాలోని వాసవి జాగృతి నూతన క్లబ్ పొదిలి ప్రమాణస్వీకార కార్యక్రమం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ సాదు వెంకట వెంకట ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో జూన్ 28-06-2025న వాసవి జాగృతి క్లబ్ పొదిలి నూతన క్లబ్ An. సింగంశెట్టి శేషయ్య  అధ్యక్షతన వాసవి జాగృతి క్లబ్ పొదిలి నూతన క్లబ్ ప్రమాణస్వీకార కార్యక్రమం శ్రీ వాసవి కళ్యాణమండపం నందు అంగరంగా వైభవంగా నిర్వహించారు.







ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్, చార్టర్ గవర్నర్ ఆర్యన్ సాదు వెంకట ప్రవీణ్ కుమార్, ICC ఆఫీసర్ ఆర్యన్ నారాయణం తులసి, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## ప్రకాశం జిల్లాలోని వాసవి జాగృతి నూతన క్లబ్ పామూరు బంధం అనుబంధం మరియు ప్రమాణస్వీకార కార్యక్రమం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని ప్రకాశం జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ సాదు వెంకట ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో జూన్ 29-06-2025న వాసవి జాగృతి క్లబ్ పామూరు నూతన క్లబ్ An. గోష్ఠు రామరావు అధ్యక్షతన వాసవి జాగృతి క్లబ్ పామూరు బంధం అనుబంధం ప్రోగ్రాం మరియు ప్రమాణస్వీకార కార్యక్రమం పద్మావతి అతిధిగృహం నందు అంగరంగా వైభవంగా నిర్వహించారు.









బంధం అనుబంధం అనే ప్రోగ్రాం గురించి ముఖ్య అతిధిగా విచ్చేసిన మన ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్, గారు ఈ ప్రోగ్రాం కి విచ్చేసిన ఆర్యన్స్ అందరికీ చాలా చక్కగా విశదీకరించి చెప్పారు.





# ప్రకాశం జిల్లాలోని వాసవి జాగృతి నూతన క్లబ్ ఉప్పుగుండూరు ప్రమాణస్వీకార కార్యక్రమం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని ప్రకాశం జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ సాదు వెంకట ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో జూన్ 29-06-2025న వాసవి జాగృతి క్లబ్ ఉప్పుగుండూరు నూతన క్లబ్ An. ప్రత్తి చంద్రశేఖర్ గుప్తా అధ్యక్షతన వాసవి జాగృతి క్లబ్ ఉప్పుగుండూరు నూతన క్లబ్ ప్రమాణస్వీకార కార్యక్రమం ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు అంగరంగా వైభవంగా నిర్వహించారు.








ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్, ICC ఆఫీసర్ ఆర్యన్ అమరా వెంకట సుబ్బారావు, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





# అమ్మవారికి సారె సమర్పణ

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V001J చార్టర్ గవర్నర్ ఆర్యన్ అలమూరి అమర్నాధ్ ఆధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ వారు ఆషాడమాసం సందర్భంగా మరకత వాసవి అమ్మవారి దేవాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సారె సమర్పించారు.





అమ్మవారి సారె కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ సిల్వర్ *VJF అప్పన సాయిబాబు, కేబినెట్ ట్రేజరర్ ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ కుమార్, క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ పులికొండ హనుమంత రావు, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.










# వేస్ట్ టు బెస్ట్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని పలు జిల్లాలో వివిధ క్లబ్ లు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వేస్ట్ టు బెస్ట్ అను కార్యక్రమాన్ని జూన్ 1 వ తారీకు నుంచి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా.

వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం అధ్యక్షులు ఆర్యన్ 2*VJF దారా శ్రీనివాస్ వేస్ట్ టు బెస్ట్ కార్యక్రమంలో భాగంగా పని చేసే  మహిళకు బట్టలు అందజేశారు.




వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు అద్యక్షులు ఆర్యన్ శివపురం హరికృష్ణ వేస్ట్ టు బెస్ట్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు ట్యూబ్ లైట్, పనిచేసే మహిళకు బీరువా అందజేశారు.









# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ ఇంచార్జ్ అడ్డగిరి రవి కుమార్, సౌజన్య దంపతుల కుమార్తె అడ్డగిరి సాయి చరిష్మ పుట్టినరోజు సందర్భంగా వేస్ట్ టు బెస్ట్ కార్యక్రమంలో భాగంగా పనిచేసే మహిళలకు బట్టలు అందజేశారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మీ దుర్గా మరియు క్లబ్ సభ్యులు కలిసి వేస్ట్ టు బెస్ట్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులకు బట్టలు అందజేశారు.




# వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ

## వేస్ట్ టు బెస్ట్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్యన్ వాసవి జాగృతి * VJF Dr. తిరివీధి వేణుగోపాల్ వేస్ట్ టు బెస్ట్ కార్యక్రమం జూన్ 1వ తారీకున ప్రారంభించారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు వేస్ట్ టు బెస్ట్ కార్యక్రమంలో భాగంగా జూన్ 1వ తారీకు నుంచి కార్మికులకు మరియు అవసరమైన వారికి వేస్ట్ గా పనికివచ్చే వస్తువులు అన్నిటిని దాతల సహకారంతో అవసరమైన వారికి పంచిపెట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.











# వాసవి జాగృతి ఇంటర్నేషనల్



























# అమ్మవారికి సారె సమర్పణ

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V001J చార్టర్ గవర్నర్ ఆర్యన్ అలమూరి అమర్నాధ్ ఆధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు ఏరువాక పౌర్ణమి సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారికి సుమారు 30 రకాల వస్తువులు, ప్రసాదాలు మరియు పట్టు చీరతో ఘనంగా సారె సమర్పించారు. అనంతరం లలితా పారాయణం మరియు ప్రసాద వితరణ చేశారు.







అమ్మవారి సారె కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి*VJF Dr. తిరివీధి వేణుగోపాల్, జిల్లా గవర్నర్ ఆర్యన్ అలమూరి అమర్నాధ్, పర్మినెంట్ ప్రాజెక్ట్ అడ్వైజర్ ఆర్యన్ తొండెపు హనుమంత రావు, కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ సిల్వర్ *VJF అప్పన సాయిబాబు, కేబినెట్ ట్రేజరర్ ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ కుమార్, క్లబ్ అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి, క్లబ్ సభ్యులు మరియు 125 మంది భక్తులు కలిసి అమ్మవారికి సారె సమర్పించారు.








# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ ఆషాడ మాసం సందర్భంగా వారాహి అమ్మవారి నవరాత్రుల సందర్భంగా తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్ లో ఉన్న వారాహి అమ్మవారి గుడిలో అమ్మకు సారె సమర్పించారు.





అమ్మవారి సారె కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు, మధురవాణి, జోన్ ఛైర్మన్ ఆర్యన్ తేలాప్రోలు వెంకట లక్ష్మి, శ్రీ దుర్గా విజయవాడ క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ తొండెపు రాధ మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మవారికి సారె సమర్పించారు.









## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర

భజే శ్రీ వాసవి దేవి బ్రహ్మ విష్ణు శివాత్మికం. పరాశక్తిం, జగర్ధాత్రియం కన్యకా పరమేశ్వరి నమస్తే వాసవి దేవి, నమస్తే విశ్వపావని, నమస్తే ప్రశంభత్యే, శ్రీ మాత్రే నమోనమః

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పురాణ గాథ విన్నవారికి, చదివినవారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. వైశ్యుల ఆరాధ్య దైవంగా వెలుగొందిన శ్రీ వాసవి అమ్మవారి యొక్క జీవిత చరిత్ర ఒక పురాణ గాధే కాదు ఆత్మరక్షణకై అగ్ని ప్రవేశం చేసి, విశ్వరూపం చూపి, తనను మోహించిన రాజు తన శాపంతో తలపగిలి చనిపోయేటట్లు చేసిన మహిమా ప్రధాయిని.



భారతావనిలోని నైమిశారిణ్యంలో మునులు యాగాలు చేస్తుండగా ఒక రోజు తపోసంపన్నుడైన శౌనిక మహర్షి అక్కడకు విచ్చేసారు. శౌనిక మహర్షి రాకకు మునులు ఆనందపడి వారిని సగౌరవంగా పూజించి వారిని ఈ విధంగా అడిగారు " ఓ మునీశ్వరా తమ చక్కని వాక్కులతో అష్టాదశ పురాణాలు గురించి తెలుసుకుని పుణ్యులమైతిమి. ఇపుడు వైశ్య ధర్మాలను, వారి జన్మ వృత్తాంతాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. కావున మాకు మీరు తెలియచేయమని " కోరారు. మునుల ప్రార్ధనను మన్నించి ఇలా చెప్పసాగారు " ఓ బ్రహ్మ కుమారులారా, మీరు శివానుగ్రహంతో, స్నేహ సంపత్తితో భూలోకంలో చిరకాలం వర్ధిల్లండి " అని దీవించారు. బ్రహ్మదేవుని కోరికపై భూమిని చేరిన వైశ్య పుత్రులు నిరహంకారులై, నిశ్చల హృదయులై, శివ సాన్నిత్యం కోరి ప్రకృతిని తలుచుకొని శివుని ప్రసన్నం గావించుకున్నారు. ఆ వైశ్య పుత్రులు కోరినట్లుగానే శివుడు వారిని వెంట తీసుకుని కైలాసాన్ని ప్రవేశించారు. కైలాసవాసులై, నిష్టాగరిష్టులై శివ పూజలో వెలుగొందుతున్న సమయాన ఒక విచిత్ర సంఘటన జరిగింది. కైలాసంలో నివశిస్తున్న వైశ్య మునులలో శంభు శ్రేష్ఠి అనే వైశ్యరత్నానికి మణివలే వెలిగే ఒక పుత్రిక కలదు. అమె పేరు దేవకి. అందాల ఆ కన్యకా మణి గుణము, అందము, భక్తి అన్నింటిలో సాటిలేనిదిగా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఒకనాడు శివసేవకై దేవకి బయలు దేరగా మార్గమధ్యంలో చిత్రకంఠుడు అనే గంధర్వుడు అమె అందాన్ని చూచి, ఆ కన్యను పెండ్లాడతానని అమె తండ్రి శంభుశ్రేష్ఠిని కోరాడు. మధ్యంతరుడు ఎంతగొప్పవాడైననూ కన్యను ఇచ్చుట పాపము. గంధర్వుడవైన నీతో వైశ్య పుత్రికకు కళ్యాణమా! కోరతగదు నీ ఉద్దేశ్యం మార్చుకోమని పలికాడు.

శంభుశ్రేష్ఠి మాటలు ఆ గంధర్వునకు ఆగ్రహం కలిగించాయి. అంతట యుక్తాయుక్తాలు

మరిచి నా కోరిక మన్నించక విరహాగ్నిలో నన్ను మగ్గనట్లుగా చేసిన మీరు భూలోక వాసులు అగుదురు గాక మరియు ఆ కన్యక మూలముగా మీరు అగ్నికి ఆహుతులై మసి అగుదురు గాక అంటూ వారిని శపించాడు. ఆ శాపం విన్న శంభుశ్రేష్ఠి కామాంధుడవై ఆలోచనారహితుడవై శపించిన నీవు భూలోకంలో జన్మించి మా కుల కన్యనుగాంచి, విరహాగ్నిని పొంది ఆమె శాపంతో తల పగిలి చనిపోదువుగాక అని చిత్రకంఠుని శపించాడు.

అనంతరం కైలాసంలో పరమశివుడు పార్వతిని పెండ్లాడి వేడుకలు చేసుకుంటూ ఉండగా దేవతలు, సభకు విచ్చేసిన ప్రముఖులు అందరూ అమూల్యమైన కానుకలు తేగా, భూలోక వాసులు మాత్రం ఏమి తీసుకురాలేదు. దానికి కారణం తెలుపమని పరమేశ్వరుడు కుభేరుని ప్రశ్నించగా అపుడు కుభేరుడు పరమేశ్వరా తారకాసురుని ఉపద్రవం వలన భూలోక వాసులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా వాణిజ్యం వృత్తిగా గల వైశ్యపుంగవులు తపస్సు చేసి మీ కృపచే కైలాసం చేరుకోవడం వలన భూలోకంలో వాణిజ్యాలు, పుణ్య కార్యాలు తగ్గి నిరుపేదలై ఉన్నారు అని చెప్పాడు. అపుడు దేవదేవుడు, పార్వతిదేవి ఆలోచించి వైశ్యపుంగవులు తిరిగి భూలోకంలో నివశించే ఏర్పాటు చేయమని కుభేరుని కోరారు. వెంటనే పరమశివుడు వైశ్య ప్రముఖులను పిలిపించి ఓ వైశ్య ప్రముఖులారా! భూలోకంలో అష్టైశ్వర్యాలు, దేశ సౌభాగ్యాలు శోభిల్లటానికి మీరు తిరిగి భూలోకానికి వెళ్ళవలసి ఉన్నదని చెప్పారు. అంత శివుని ఆనతి విన్న ఆ వైశ్య పుంగవులు పరమేశ్వరా మేము చేసిన పాపము ఏమిటి? నీ పాద సేవకై కైలాసాన్ని చేరిన మమ్మల్ని వెళ్ళిపోమ్మని ఆజ్ఞాపించుట ఏలా? మమ్మల్ని కరుణించండి అంటూ ప్రార్థించారు.

అపుడు ఆ పరమేశ్వరుడు మీరు పెనుగొండలో 714 గోత్రములు గల వైశ్యులుగా అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో వెలుగొందునట్టుగా, మరో కైలాసమా అన్నట్టుగా ఏర్పరిచి అక్కడ నివశించి ధన్యులుకండి అని దీవించారు. అలా పెనుగొండలో వైశ్యులు 714 గోత్రాలతో ఆనందంగా ఉన్న సమయంలో పెండ్లికుల గోత్రంలో జన్మించిన సకల గుణ సంపన్నుడైనట్టి కుసుమశ్రేష్ఠి, ఆయన భార్య పతివ్రతా శిరోమణియగు కుసుమాంబ దంపతులు సంతానములేక



చింతిస్తూ ఉన్నారు. ఒకరోజు ఆ దంపతులు వారి కుల గురువైన భాస్కరాచార్యులు వారిని వారి ఇంటికి ఆహ్వానించి సగౌరవంగా ఆదరించి, పూజించి వారికి సంతానం కలిగే మార్గం చూపమని ప్రార్థించారు. అంత భాస్కరాచార్యులు వారితో మీరు విచారించవలసిన పనిలేదు. సాక్షాత్తు ఆ జగదీశ్వరియే మీ ఇంట జన్మిస్తుంది కాని శ్రీమన్నారాయణుని పుత్రునిగా పొందడానికి దశరథ మహారాజు పుత్రకామేష్ఠి యాగం చేసారు. కావున మీరు కూడా అట్టి యాగం చేసిన మీ కోరిక

ఫలిస్తుంది అని చెప్పారు. భాస్కరాచార్యులు తెలిపినట్లుగా కుసుమశ్రేష్ఠి తన భార్య కుసుమాంబతో కలిసి ఒక సుముహూర్తాన పుత్రకామేష్ఠి యాగాన్ని చేసారు. వారి భక్తి శ్రద్ధలకు ముగ్ధుడై అగ్ని



దేవుడు ప్రత్యక్షమై వారికి సంతాన ప్రాప్తికై పాయసం ఇచ్చారు. పాయసం తీసుకున్న ఆ దంపతులకు క్రీస్తుపూర్వం 2617 సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ దశమి శుక్రవారం పునర్వసు నక్షత్రాన వారికి ఒక పుత్రిక, ఒక పుత్రుడు జన్మించారు. సర్వాభరణ భూషితయై, కోటి కాంతుల ప్రకాశంతో వెలుగొందు తున్న ఆ పుత్రికను చూసి వారు సాక్ష్యాత్తు జగదీశ్వరి తమ ఇంట జన్మించిందని అనేక పూజలు చేసారు. 11వ రోజున వారివురికి నామకరణం జరిపించారు. భాస్కరా చార్యులు వారు వారి జన్మ జాతక చక్రాన్ని, జన్మ నక్ష త్రాన్ని చూసి బాలునకు విరూపాక్ష శ్రేష్ఠి అని, బాలికకు వాసవాంబి అని పేరు పెట్టారు. దినదిన ప్రవర్ధమానమై వారు పెరుగుతున్నారు. వాసవి ముద్దుల గుమ్మగా, అంద చందాల యువరాణిగా, చూపులకు కనుల పర్వంగా ఎదిగింది.





కుసుమ శ్రేష్ఠి వాసవాంబికకు వివాహము చెయాలని తగిన వరునికై వెతుకుతున్న సమయంలో ఒకనాడు మహేంద్రవరం రాజధానిగా పాలిస్తున్న చంద్రవంశపు రాజైన విష్ణువర్ధనుడు దిగ్విజయ



యాత్రను సాగించి తిరుగు ప్రయాణంలో పెనుగొండ సమీపంలో ఉన్న ఒక ఉద్యాన వనంలో బస చేశాడు. ద్వితీయ స్వర్గంలా కనిపిస్తున్న ఆ పట్టణం గురించి విని చూడవలెనని ఆతృత పడ్డాడు. అది తెలుసుకున్న పెనుగొండలో ప్రముఖులైన వైశ్యులు రాజుకు అమూల్యమైన బహుమతులు ఇచ్చి తమ పట్టణాన్ని దర్శించి, తమ ఆతిథ్యాన్ని స్వీకరించమని కోరారు. మహారాజు విష్ణువర్ధనుడు ఆనందంతో తన పరివారంతో బయలుదేరి మొదట నగరేశ్వర స్వామిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి నగర దర్శనానికి సాగారు. విష్ణువర్ధన మహారాజుని చూడాలని ప్రజలు వీధులు యందు బారులు తీరి నిలబడి ఉన్నారు. క్రమంగా రాజు గారు కుసుమశ్రేష్ఠి నివసించే వీధిలోనికి ప్రవేశించారు. ఆ సాయంసమయంలో వాసవాంబ నగరేశ్వర స్వామి దర్శనానికి చెలికత్తెలతో దేవాలయానికి బయలుదేరింది. అపురూప లావణ్య సౌందర్యంతో మెరుపుతీగలా సాగిన

ఆ కన్యక రూపం విష్ణువర్ధనుడు సమ్మోహితుడను చేసింది. అప్సరసల అందాన్ని తలదన్నే ఆ మంగళ స్వరూపిణి ఎవరు వివాహితయా..లేక కన్యక అంటూ అక్కడ ఉన్న వైశ్య పుత్రులను అడిగాడు. వారు రాజుగారి ఆంతర్యం కనుక్కొని కొంచెం భయంతో సమాధానం తెలుపుతూ, ఆమె సాక్షాత్తు ఆ జగదీశ్వరి వర పుత్రిక వాసవి అంటూ ఆ కన్యక జన్మవృత్తాంతం తెలియచేసారు. విష్ణువర్ధనుని హృదయ ఫలకంపై ఆమె రూపం చెదరటం లేదు. ఆమెను మోహించిన వాడై ఆ కన్యకను పొందాలనే నిశ్చయంతో ఉన్నాడు. రాజు గారి అభిష్టాన్ని గమనించిన వారి మంత్రి విజయసింహుడు వియ్యంతోనైనా, కయ్యంతోనైనా సరే మహారాజా ఆ కన్యతో మీకు పెండ్లి ఏర్పాట్లు కావిస్తానని



పలికాడు. మరునాడు కుసుమశ్రేష్ఠిని పిలిపించి రాజు గారి కోరికను వినిపించాడు. అపుడు మా వారి సమ్మతం, కన్యక అంగీకారం తెలుసుకుని మీకు తెలియచేస్తానని బదులు పలికాడు. అదేవిధంగా కుసుమశ్రేష్ఠి తన బంధువులను, ప్రముఖులను సమావేశపరచి కర్తవ్యం తెలియచేయమని అడిగాడు. వారిలో కొంతమంది మహారాజు అల్లుడుగా దొరకడం అదృష్టమని అంటే, విజ్ఞులైన మరి కొందరు రాజు గారి కోరిక తగదని, అన్యకులస్తుడు ఎంత గొప్పవాడైనా కన్యకను ఇచ్చుట మంచిది కాదని తీర్మానించారు. కానీ సైన్యసమేతంగా ఉన్న రాజు నుండి ప్రమాదం ఎదుర్కొనడానికి ఉపాయం అలోచించి త్వరలో మా యొక్క అభిప్రాయాన్ని తెలియచేస్తామని తెలిపారు.

విష్ణువర్ధన మహారాజు రాజధానికి చేరుకున్న మరునాడు వైశ్యులందరూ వారి కుల గురువైన



భాస్కరాచార్యులను కలిసి వారి సలహా మేరకు ఒక మహాసభ జరుపుకుని పరిస్థితిని చెప్పుకున్నారు. 612 గోత్రికులు రాజు కోరికను మన్నించినా పర్లేదు అని అన్నారు. కాని 102 గోత్రికులు వర్ణ సంకరణా నికి ఒప్పుకోలేదు. ధర్మాన్ని కాపాడుకోవడానికి రాజు గారికి కన్యను ఇవ్వడం కుదరదని భాస్కరాచార్యులు రాజుగారికి రాయభారం పంపారు. కామమనస్కుడై,



వికల హృదయుడై ఉన్న రాజు ఏది ఏమైననూ కన్యక నా భార్య కావలసినదే నా కోరికను ఆపడం మీ వల్ల కాదు అని బెదిరించారు. రాజు గారి నుండి రాబోయే ఆపదకు భయపడి 612 గోత్రాలవారు కన్యకను రాజుగారికి ఇచ్చి వివాహం చేసి ప్రాణాలు కాపాడుకుందాం అని పలికారు. అపుడు భాస్కరాచార్యుల వారు వాసవి కన్యక జన్మ వృత్తాంతము

తెలిపి, కుల ధర్మాన్ని నిలబెట్టడానికై వాసవితో పాటు మీరు కూడా అగ్ని ప్రవేశం చేయాలని



కోరారు. వారు వాసవిని అభిప్రాయం కోరగా మూర్ఖుడైన, కామమోహితుడైన మహారాజు కోరికను మన్నించను. పెద్దలు అనుమతిస్తే అగ్నిప్రవేశం చేస్తానని పలుకుచూ, అగ్ని ప్రవేశానికి జంకుతున్న 612 గోత్రాలవారిని ఊరు విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించింది. నాతో



పాటు అగ్రిప్రవేశం చేస్తున్న ఈ 102 గోత్రాల వారు మోక్షం పొందుతారని కూడా పలికింది. దు:ఖ భారంతో ఉన్న వారికి తన విశ్వరూపం దర్శింపచేసింది. ఎన్నో బోధనలు చేసింది. ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు తన దివ్య దర్శనం తో పాటు ఉపదేశాలను బోధించింది. ఆపై 103 అగ్ని గుండాలు సిద్ధం చేయబడ్డాయి. కడసారిగా అందరూ నగరేశ్వర స్వామిని ప్రార్థించుకున్నారు. వాసవి అగ్ని ప్రవేశం చేయబోతూ ఎవరి మూలంగా ఈ 102 గోత్రిల వారు నాతో అగ్నికి ఆహుతి అవుతున్నారో ఆ మూలకారకుడు ఈ వార్త విన్నంటనే తలపగిలి చనిపోవుగాక అని శపించింది.



అంతేకాక ఈ 102 గోత్రాలవారు ఆర్యవైశ్యులై సిరిసంపదలతో తులతూగుతూ వర్ధిల్లితూ చరితార్థులవుతారని దీవెనలు ఇచ్చింది. కన్నులు కన్నీరు నిండగా ధర్మరక్షణార్థియై క్రీస్తుపూర్వం 2628వ సంవత్సరం మాఘశుద్ధ విదియ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించింది. ఆ సమయంలో శంకరుడు ప్రత్యక్షమై ఆమెను తన తొడపై కూర్చుండబెట్టికుని అగ్నిగుండం మధ్యలో ప్రకాశిస్తూ కనిపించారు. కన్యగా నిలిచి ధర్మ సంస్థాపనార్థం అగ్ని దీప్తియై వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర పుణ్యప్రదమైనది.



వ్యాసకర్త : An.VJF* తిరివీధి వరలక్ష్మీ